క్లుప్తంగా

రూ.5 లక్షల వైఎస్సార్ బీమా మంజూరు

మాకవరపాలెం: విద్యుత్ షాక్‌తో మృతి చెందిన గంగబాబు కుటుంబానికి వైఎస్సార్ బీమా నుంచి రూ.5 లక్షలు మంజూరైనట్టు వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి తెలిపారు. మండలంలోని తామరం గ్రామానికి చెందిన మనబాల గంగబాబు (36) సోమవారం రాత్రి విద్యుత్ షాక్‌తో మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వైఎస్సార్ బీమా నుంచి తక్షణ సాయంగా రూ.10 వేల నగదును బుధవారం మృతుడు భార్య మంగకు అందజేశారు. మిగిలిన రూ.4 లక్షల 90 వేలు బ్యాంకు కాతాలో జమ అవుతాయని సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ గోవింద తెలిపారు. ఈ కార్యక్రమంలో తూర్పు కాపు సంఘం అధ్యక్షుడు హరిబాబు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేటలో..

బుచ్చెయ్యపేట : లోపూడి శివారు బంగారుమెట్టకు చెందిన చక్కా లక్ష్మి అనారోగ్యంతో రెండు రోజుల కిందట మృతి చెందింది. ఆమె కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన దహన సంస్కారాల ఖర్చులు తక్షణ సాయంగా రూ. 10 వేల నగదును బుధవారం కోపరేటివ్ అధ్యక్షుడు సాయం రమేష్, సర్పంచ్ మేరుగు కుమారి బాబూరావు, సచివాలయ కన్వీనర్ యెనుముల వాసు, పంచాయితీ కార్యదర్శులు వినయ్, సతీష్, సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ షహనాజ్ బేగం అందించారు.

250 టన్నుల ఎరువులు సిద్ధం

మాకవరపాలెం : ఖరీఫ్ సీజన్‌కు అవసరమైన 250 టన్నుల ఎరువులు సిద్ధంగా ఉన్నాయని ఏవో చిరంజీవి తెలిపారు. ఆయన మండలంలోని వివిధ రైతు భరోసా కేంద్రాల్లో ఉన్న ఎరువుల నిల్వలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ప్రభుత్వం మండలంలో ఉన్న 15 రైతు భరోసా కేంద్రాలకు ముందస్తుగా ఎరువులు అందుబాటులోకి తీసుకు వచ్చిందన్నారు. యూరియా, డీఏపీ, పొటాష్ ఎరువులు సిద్ధంగా ఉన్నాయని, కావాల్సిన రైతులు రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి తీసుకోవాలన్నారు. ప్రైవేటు దుకాణాల్లోనూ పుష్కలంగా ఎరువులు ఉన్నాయన్నారు.

వార్డు మెంబర్ ఎన్నికకు నామినేషన్ల దాఖలు



నామినేషన్ దాఖలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ సానుభూతిపరులు

గొలుగొండ : నాగాపురం పంచాయతీ ఏడవ వార్డు ఎన్నిక కోసం బుధవారం గొలుగొండ ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించారు. ఈవోఆర్‌డీ రఘురాం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా ఈ వార్డు నామినేషన్ కోసం ఎంపీపీ గజ్జలపు మణికుమారి, సర్పంచ్ యలమంచిలి రఘురామచంద్రరావు ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ సానుభూతి పరులు తరలి వచ్చారు. ఒక నామినేషన్ దాఖలైంది.

రెండు నామినేషన్లు దాఖలు..

దేవరాపల్లి : మండలంలోని ఎన్. గజపతినగరం, నాగయ్యపేట పంచాయతీ వార్డు సభ్యుల ఉప ఎన్నికకు సంబంధించి బుధవారం ఇద్దరు నామినేషన్లు దాఖలు చేశారు. ఎన్.గజపతినగరం 3వ వార్డుకు ఆదిరెడ్డి సన్యాసమ్మ, నాగయ్యపేట 7వ వార్డుకు చెందిన సింగంపల్లి సత్యవతి ఎంపీడీవో కార్యాలయంలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పీవీవీఎస్ ప్రసాద్‌కు నామినేషన్ పత్రాలు అందజేశారు.

పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల అమ్మకం

చోడవరం రూరల్ : ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అన్ని పోస్టాఫీసుల్లో జాతీయ జెండాలు విక్రయించనున్నట్టు చోడవరం సబ్ డివిజన్ అధికారి టీవీ రమణ తెలిపారు. చోడవరం హెడ్ పోస్టాఫీసులోనే కాకుండా అన్ని సబ్ పోస్టాఫీసులు, బ్రాంచి పోస్టాఫీసుల్లోను జాతీయ జెండాలు అమ్మకానికి సిద్ధం చేస్తున్నట్టు ఆయన చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం మేరకు ఈ అమ్మకాలు చేపట్టినట్టు తెలిపారు.

కల్వర్టు నిర్మాణం ప్రారంభం

గొలుగొండ: వెంకటాపురం-పీఎన్‌డీపాలెం రోడ్డు మార్గంలో శిథిలమైన కల్వర్టు నిర్మాణ పనులు బుధవారం సర్పంచ్ పత్తి రమణ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకుల ఆధ్వర్యంలో ప్రారంభం అయ్యాయి. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కల్వర్టు పూర్తిగా కొట్టుకుపోవడంతో ఈ మార్గంలో వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. దీంతో స్థానికులు జెడ్పీటీసీ సభ్యుడు సుర్ల గిరిబాబు, ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్‌కు తెలియజేయటంతో జడ్పీటీసీ నిధుల నుంచి 4.5 లక్షల నిధులు మంజూరు అయ్యాయి. స్థానికులు ఎమ్మెల్యే గణేష్, జెడ్పీటీసీకి కృతజ్ఞతలు తెలిపారు.

వారి త్యాగం స్ఫూర్తిదాయకం



కేపీ అగ్రహారం చెరువులో ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, అధికారులు, కూలీలు



కేజేపురం కోనేరు గట్టు మీద మొక్కలు నాటుతున్న సర్పంచ్ రమణబాబు

- సదా స్మరణీయులు స్వాతంత్ర్య సమరయోధులు
- నా భూమి-నా దేశం కార్యక్రమంలో ఆర్డీవో జయరాం

నర్సీపట్నం : స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకమని, వారిని మననం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్డీవో హెచ్.వి.జయరాం అన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీ పెదబొడ్డేపల్లి జెడ్పీ హైస్కూల్లో బుధవారం నిర్వహించిన నా భూమి-నాదేశం కార్యక్రమానికి ఆర్డీవో, మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి ముఖ్య అతిథులుగా విచ్చేసారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నా భూమి-నాదేశం కార్యక్రమాన్ని వారం రోజుల పాటు పండగలా నిర్వహిస్తున్నాయన్నారు. వారి త్యాగాలు మరువలేనివి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బేతిరెడ్డి రత్నం, కోఆప్షన్ సభ్యులు షేక్ రోజా, స్కూల్ కమిటీ చైర్మన్ బేతిరెడ్డి విజయ్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ కనకారావు, హెచ్ఎం లక్ష్మీబాయి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దేవరాపల్లిలో..

దేవరాపల్లి : ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరీ, జెడ్పీటీసీ సభ్యుడు కర్రి సత్యం మొక్కలు నాటారు. మండలంలోని దేవరాపల్లితో పాటు రైవాడ, కాశీపురం, నాగయ్యపేట, చింతలపూడి, తామరబ్బ గ్రామాల్లో అయా గ్రామాల సర్పంచ్‌ల అధ్యర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. దేవరాపల్లిలో జరిగిన కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బలక్ష్మి, తహసీల్దార్ ఎం. లక్ష్మి, ఉపాధి హామీ ఏపీవో చంద్రకళ, ఎంఈవో-1 పడాల్‌దాస్, ఏపీఎం ఎస్. ప్రభాకర్ పాల్గొన్నారు.

అల్లూరి పార్కులో..

గొలుగొండ : ఏఎల్‌పురంలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు సమాధులున్న పార్కులో బుధవారం నా భూమి-నా దేశం కార్యక్రమం నిర్వహించారు. నర్సీపట్నం మార్కెట్ యార్డు చైర్మన్, జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షురాలు, ఏఎల్‌పురం సర్పంచ్ లోచల సుజాత, గ్రామ సచివాలయ సిబ్బంది, వైఎస్సార్‌సీపీ నాయకులు, అల్లూరి అభిమానులు పాల్గొన్నారు.

కేపీ అగ్రహారంలో..

బుచ్చెయ్యపేట : బుధవారం కేపీ అగ్రహారంలో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా నా భూమి- నా దేశం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, ఏపీవో మురళి, సర్పంచ్ గోపిశెట్టి శ్రీను, సెక్రటరీ రాము, సచివాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

గోవాడలో..

చోడవరం రూరల్ : మండలంలోని గోవాడ పంచాయతీలో బుధవారం నాభూమి-నాదేశం, నేలతల్లికి నమస్కారం-వీరులకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. చోడవరం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక వెంకట సత్యారావు, గ్రామ సర్పంచ్ ఏడువాక అమ్మాయమ్మలు పాల్గొన్ని మొక్కలు నాటారు. ఏపీవో ఈ.సి.మోద, పంచాయతీ కార్యదర్శి జె.దుర్గాప్రసాద్, జూనియర్ అసిస్టెంట్ జి.అప్పారావు పాల్గొన్నారు.

రోలుగుంటలో..

రోలుగుంట : స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో బుధవారం ఆజాదీకా అమృత్ మహోత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కె.ప్రభాకర్రావు, ఎంపీపీ యర్రంశెట్టి శ్రీనివాసరావు పాఠశాల ఆవరణలో 75 మొక్కలు నాటారు. ఏపీవో సూర్యమణి, హెచ్ఎం ప్రసాదరావు పాల్గొన్నారు.

మాడుగులలో..

మాడుగుల : స్థానిక పాండవుల కొండ వద్ద బుధవారం నాభూమి నాదేశం కార్యక్రమం ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీపీ వేమవరపు రామధ్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి, వైఎస్సార్ పట్టణ అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాస రావు, ఎన్ఆర్‌జీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

దేశభక్తిని పెంపొందించేందుకే..

మాకవరపాలెం: దేశభక్తిని పెంపొందించటమే నా భూమి-నా దేశం కార్యక్రమం ఉద్దేశ్యమని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ అన్నారు. ఈ నెల 9 నుంచి 15 వరకు చేపట్టనున్న నా భూమి-నా దేశం కార్యక్రమాన్ని బుధవారం పైడిపాలలో ప్రారంభించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అమరవీరులను స్మరించుకుంటూ 75 మొక్కలు నాటారు. ఎంపీడీవో అరుణశ్రీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ జ్యోతి, ఏపీవో వరలక్ష్మి, పార్టీ నాయకులు పెట్ల భద్రాచలం, శ్రీను, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేజేపురంలో..

మాడుగుల రూరల్ : నాభూమి- నాదేశం కార్యక్రమంలో భాగంగా బుధవారం కేజేపురం కోనేరు గట్టు మీద గ్రామ సర్పంచ్ జామి రమణబాబు మొక్కలు నాటారు. స్థానిక నాయకులు కాళ్ల అప్పలనాయుడు, మళ్ల కన్నబాబు, మద్దాల వెంకట సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి పెంకి శివ, వీఆర్‌వో కాళింగ పెదబాబు, ఉపాధి హామీ పథకం టెక్నికల్ సహాయకురాలు టి. లక్ష్మి, వీఆర్‌పీ భీశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. వీరవల్లి అగ్రహారం, ముకుందపురం, వంటర్లపాలెం తదితర గ్రామాల్లో కూడా మొక్కలు నాటారు.

కొత్తగా నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్ల ఏర్పాటు

- లోఓల్టేజీ సమస్య ఉన్న ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు
- నర్సీపట్నం ఏడీ సునీల్‌కుమార్



విలేకరులతో మాట్లాడుతున్న అధికారులు

నాతవరం: విద్యుత్ వినియోగదారుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కొత్తగా నాలుగు విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామని నర్సీపట్నం విద్యుత్ శాఖ ఏడీ ఎస్. సునీల్‌కుమార్ తెలిపారు. నాతవరం సబ్‌స్టేషన్‌ను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని సమస్యలపై జేఈ చంద్రమౌళిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్న దృష్ట్యా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నాతవరం మండలంలో డి.యర్రవరంలో కొత్త సబ్‌స్టేషన్ ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదించామన్నారు. అదే విధంగా కోటవురట్ల మండలంలో తంగేడు, చినబొడ్డేపల్లి ప్రాంతాల్లో, గొలుగొండ మండలం చీడిగుమ్మల పరిసరాల్లో కొత్త సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేశామన్నారు. ఆయా ప్రదేశాల్లో కొత్తగా సబ్‌స్టేషన్లు ఏర్పాటు చేస్తే రానున్న కాలంలో విద్యుత్ సమస్య లేకుండా ఉంటుందన్నారు. ఒక్కో సబ్‌స్టేషన్ ఏర్పాటుకు రూ. కోటీ 50 లక్షలకు పైగా ఖర్చు అవుతుందన్నారు. 4 సబ్‌స్టేషన్లకు స్థలం ఉచితంగా ఇస్తే సుమారు రూ. 6 కోట్ల నిధులు అవసరం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జేఈ చంద్రమౌళి, సిబ్బంది పాల్గొన్నారు.

క్విట్ ఇండియా స్ఫూర్తితో మోదీని ఓడిద్దాం

నర్సీపట్నం: క్విట్ ఇండియా స్ఫూర్తితో ప్రధాని మోదీని ఓడించి దేశాన్ని రక్షించుకుందామని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. సేవ్ ఇండియా నినాదంతో వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం దీక్ష చేపట్టారు. దీక్షను ఉద్దేశించి కోటేశ్వరరావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు అప్పలరాజు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలను ఆపాలని, లేబర్‌కోడ్స్ రద్దు చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చేయాలని తదితర అంశాలు డిమాండ్ చేశారు. రైతు కూలీ సంఘం నాయకులు అజయ్‌కుమార్, సీఐటీయూ నాయకులు అడిగర్ల రాజు, ఐద్వా నాయకులు కె.వి.సూర్యప్రభ, ఎల్.గౌరీ, వ్యవసాయ సంఘం నాయకులు సత్తిబాబు, రైతు నాయకులు మేకా సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు ఢోకా లేదు

నర్సీపట్నం: సిబ్బంది సమ్మెలోకి వెళ్లినా విద్యుత్ సరఫరాకు ఎలాంటి ఇబ్బంది లేదని నర్సీపట్నం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ రామకృష్ణ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వినియోగదారులకు ఇబ్బంది లేకుండా విద్యుత్ నిరంతర సరఫరాకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామన్నారు. డివిజన్ పరిధిలో 38 సబ్‌స్టేషన్లు ఉంటే వడ్డాది, కోటపాడు, పెదబొడ్డేపల్లి, సబ్బవరంలో పర్మినెంట్ సిబ్బంది నిర్వహణలో ఉన్నాయన్నారు. మిగిలిన 34 సబ్‌స్టేషన్లు ఔట్‌సోర్సింగ్ సిబ్బంది నిర్వహణలో ఉన్నాయన్నారు. నాలుగు సబ్‌స్టేషన్లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగకుండా ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని సర్దుబాటు చేశామన్నారు. నర్సీపట్నం, పాడేరు డివిజన్‌లలో విద్యుత్ సరఫరాను పర్యవేక్షించేందుకు జీఎం ప్లానింగ్ ప్రతాప్‌కుమార్‌ను నియమించారన్నారు. ఆయన ఆధ్వర్యంలో వినియోగదారులకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరా జరుగుతుందన్నారు.

నెలాఖరులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

రోలుగుంట: ఈ నెలాఖరులోపు జగనన్న లే అవుట్లలో గృహ నిర్మాణాలు పూర్తి చేయించి గృహ ప్రవేశాలు జరిపించాలని అనకాపల్లి జిల్లా హెడ్‌క్వార్టర్ డీఈ ఎస్‌వీఎస్ ప్రసాద్ గృహనిర్మాణ అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం రావికమతం, రోలుగుంట హౌసింగు ఏఈలు, ఆయా మండలాల సచివాలయ గ్రామస్థాయి సహఇంజినీర్లతో సమీక్ష నిర్వహించారు. సచివాలయ స్థాయిలో ఎన్ని గృహాలు పూర్తయ్యాయి, పూర్తి కానివి ఏ దశలో ఉన్నదీ తెలుసుకున్నారు. ఏ రోజుకారోజు ప్రగతి నివేదికలు తనకు తెలియజేయాలన్నారు.

అగ్నిమాపక సిబ్బంది మాక్‌డ్రిల్



మాడుగుల ఆర్‌సీఎం బాలికోన్నత పాఠశాలలో డెమో నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది



మాక్‌డ్రిల్ నిర్వహిస్తున్న ఫైర్ సిబ్బంది

నర్సీపట్నం : శ్రీచైతన్య స్కూల్లో అగ్నిమాపక సిబ్బంది బుధవారం మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలు జరిగినప్పుడు మంటలను అదుపు చేయటం, ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై క్షేత్రస్థాయిలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఫైర్ ఆఫీసర్ స్వామి అవగాహన కల్పించారు.

మాడుగులలో..

మాడుగుల : అగ్నిమాపక శాఖ అధికారులు బుధవారం స్థానిక ఆర్‌సీఎం బాలికోన్నత పాఠశాలలో అగ్ని ప్రమాదాలు జరిగినపుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. గ్యాస్, నీరు, అగ్ని ప్రమాదాలపై డెమో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ అధికారి వడ్డాది రాజేశ్వరరావు, సిబ్బంది జి.శ్రీనివాసరావు, ఎస్.నానాజీ, ప్రకాశ్, రమణమూర్తి, జి.వరహాలు, విద్యార్థులు పాల్గొన్నారు.

సరుగుడులో ఆదివాసీ దినోత్సవం

నాతవరం: మండలంలో సరుగుడు సచివాలయం వద్ద బుధవారం ప్రపంచ ఆదివాసీ దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. అల్లూరి సీతారామరాజు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజ్యాంగంలో గిరిజనులకు కల్పించిన హక్కులపై పలువురు వక్తలు మాట్లాడారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి హయంలోనే సరుగుడు సచివాలయ పరిధిలో గిరిజనులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టరు బండి గంగరాజు అన్నారు. ప్రస్తుతం పోడు వ్యవసాయం సాగు చేసే గిరిజనులకు అటవీ హక్కు పత్రాలు ఇచ్చి వైఎస్సార్ రైతు బరోసా పథకంలో పెట్టుబడి కింద ఆర్థిక సాయం చేస్తున్నారన్నారు. సచివాలయ ఉద్యోగులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పక్షి స్థావరాల ఏర్పాటుతో పంట సంరక్షణ

రోలుగుంట : వరి పోలాల్లో పక్షి స్థావరాల ఏర్పాటుతో పంటను పురుగుల నుంచి రక్షించుకోవచ్చని ప్రకృతి వ్యవసాయ శాఖ మాస్టర్ ట్రైనీ బత్తి దేవి అన్నారు. మండలం శరభవరంలో బుధవారం పొడవాటి కర్రలకు పసుపు ప్లేట్లను ప్లకార్డుల టైపులో తయారు చేయించి పొలాల్లో వాటిని ఏర్పాటు చేశారు. వీటి వలన పక్షులు ఎగురుకుంటూ వచ్చి వీటిపై వాలి వాటికి కనిపించేంత దూరంలో పురుగులను ఏరుకుని తింటాయన్నారు. దీని వలన పురుగుల ఉధృతి తగ్గి ఫలసాయం చేతికి వస్తుందన్నారు. సాంబమూర్తి, రాంబాబు, నాగకాంతం, సాయిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం

మాడుగుల రూరల్ : కాపు సంక్షేమ సేన మూడవ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని అప్పలరాజుపురం లలితాదేవి వృద్ధాశ్రమంలో బుధవారం గుమ్మడి రేవతి, శ్రీరాములు వృద్ధులకు అన్నదానం చేశారు. నియోజకవర్గ కాపు సంక్షేమ యువజన విభాగం అధ్యక్షుడు గంటల వరహామూర్తి, మండల శాఖ అధ్యక్షుడు తలారి రమేశ్, జిల్లా కార్యనిర్వాహక సభ్యులు దాసరి అచ్యుతరావు పాల్గొన్నారు.

రైతులకు ప్రకృతి సాగు కిట్ల పంపిణీ

చీడికాడ : ప్రభుత్వం రైతులను ప్రకృతి సాగు వైపు మళ్లిస్తూ అనేక రాయితీలు కల్పిస్తుందని ఎంపీపీ కురచా జయమ్మ అన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మండలంలోని 23 పంచాయతీల్లోని 38 మంది ఎస్సీ రైతులకు డ్రమ్ములు, పీఎండీఎస్ కిట్లు, విత్తనాలను ఎంపీపీ జయమ్మ, జడ్పీటీసీ లాలం శారదాజానకీరాం చేతుల మీదిగా అందించారు. డీపీఎం సీహెచ్ లచ్చన్న, సర్పంచ్ సలుగు ఈశ్వరమ్మ, వైస్ ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, కె.గోవింద్, పి.నాగమణి పాల్గొన్నారు.

నిరసన ర్యాలీ

మాడుగుల రూరల్ : ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా జాలంపల్లి పంచాయతీ శివారు రావిపాలెంలో బుధవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ గిరిజన సంఘం పిలుపు మేరకు ఆదివాసీ హక్కుల దినోత్సవం గురించి గిరిజనులకు వివరించారు. ఆంధ్రప్రదేశ్ గిరిజన సంఘం నాన్ షెడ్యూల్ ఏరియా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ. నర్సింహమూర్తి, వ్యవసాయ కార్మిక సంఘం మండల యూనియన్ అధ్యక్షురాలు కె. భవానీ మాట్లాడుతు ఆదివాసీ గిరిజన గ్రామాలను 5వ షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొచ్చిన అటవీ హక్కులు సౌరక్షణ చట్టం పార్లమెంటులో రద్దు చేయాలని, బోయి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చవద్దని, రాష్టంలో 1500 ఆదివాసీ గిరిజన గ్రామాలను షెడ్యూల్ ప్రాంతంలో కలపాలని వారు డిమాండ్ చేసారు. చినదేముడు, మారయ్య, పోతురాజు, ఈశ్వరావు, వెంకట్, ఈశ్వరమ్మా తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు ప్రారంభం

మాడుగుల : స్థానిక బుచ్చిరాజు వీధిలో బుధవారం ఎంపీపీ వేమవరపు రామధర్మజ ఆధ్వర్యంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. దీంతో కాలనీవాసులు డిప్యూటీ సీఎం బూడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎడ్ల కళావతి, మండల సచివాలయ కన్వీనర్ బొమ్మిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం



గుల్లేపల్లిలో విద్యార్థులకు ఆల్బండజోల్ మాత్రల గురించి వివరిస్తున్న డీఎస్ఎన్ రాజు

కె.కోటపాడు : నులిపురుగుల నివారణతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని చౌడువాడ పీహెచ్‌సీ హెల్త్ అసిస్టెంట్ డీఎస్ఎన్ రాజు అన్నారు. గుల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు బుధవారం అల్బెండజోల్ మాత్రల ప్రయోజనాలను వివరించారు. ఆహారం తినటానికి ముందు చేతులను శుభ్రపర్చుకోకపోతే కడుపులో నులిపురుగులు చేరుతాయన్నారు. తద్వారా రక్తహీనత సమస్యతో అనారోగ్యం కలుగుతుందని తెలిపారు. దీని నివారణకు గురువారం 1 నుంచి 19 ఏళ్ల వయసు గల ప్రతి విద్యార్థికి మధ్యాహ్న భోజన సమయం తర్వాత మాత్రలు వేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బీఎస్ మల్లేశ్వరరావు, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మాత్రల పంపిణీకి ఏర్పాట్లు

మాడుగుల రూరల్ : జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రెండు పీహెచ్‌సీల పరిధిలో మాత్రల పంపిణీకి ఏర్పాట్లు పూర్తి చేశారు. కింతలి పీహెచ్‌సీ పరిధిలో గల 36 పాఠశాలలు, 45 అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో 4400 మాత్రలు పంపిణీ చేయనున్నట్లు పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కేఎం నాయుడు తెలిపారు. అలాగే కేజేపురం పీహెచ్‌సీ పరిధిలో 32 పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, రెండు కళాశాలలకు చెందిన 6,500 మందికి నులి పురుగుల నివారణ మాత్రలు వేయించాలని పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎల్. శివప్రసాద్ పాత్రుడు తెలిపారు.

వెంకటరావుకు విప్ ధర్మశ్రీ పరామర్శ



వెంకటరావును పరామర్శిస్తున్న విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట : చోడవరం నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్, యువజన సంఘం నాయకుడు ముచ్చకర్ల వెంకటరావును ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పరామర్శించారు. బుచ్చెయ్యపేట మండలం ఐయితంపూడికి చెందిన వెంకటరావు ఇటీవల ద్విచక్ర వాహనంపై అనకాపల్లి వెళ్తుండగా రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. అతని కాలు విరగడంతో ప్రభుత్వ విప్ ధర్మశ్రీ బుధవారం వెంకటరావును కలిసి అతని యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని, ధైర్యంగా ఉండాలని సూచించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి



బాలింతలకు పోషణ కిట్లు పంపిణీ చేస్తున్న వైస్ ఎంపీపీ లక్ష్మి, హరిబాబు

మాకవరపాలెం : అన్నివర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తుందని వైస్ ఎంపీపీ రుత్తల లక్ష్మి అన్నారు. మండలంలోని తామరం శివారు కామేశ్వరీనగర్‌లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో గర్భిణులు, బాలింతలకు బుధవారం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారాన్ని సక్రమంగా తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుకాపు సంఘం అధ్యక్షుడు గొంతిన హరిబాబు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

మాడుగుల రూరల్ : గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే పుట్టబోయే బిడ్డకు శ్రీరామరక్ష అని కేజేపురం పీహెచ్‌సీ వైద్యాధికారి ఎల్. ప్రసాద్‌పాత్రుడు పేర్కొన్నారు. ప్రధాన మంత్రి మాతృత్వ సురక్ష అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం గర్భిణులకు తనిఖీలు నిర్వహించారు. పీహెచ్‌సీలో తొలికాన్పు అయ్యే బాలింతకు ప్రభుత్వం రూ. 6,000 పారితోషకం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్‌వో సీహెచ్ పుష్పమ్మ, ఎంపీహెచ్‌ఈవో పి. రామారావు, పీహెచ్ఎన్ ఇందిర, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దేవరాపల్లిలో..

దేవరాపల్లి : స్థానిక పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా 24 మంది గర్భిణులను దేవరాపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి ఎస్. లలిత తనిఖీ చేశారు. ముగ్గురు గర్భిణులను హైరిస్క్‌గా గుర్తించి మెరుగైన వైద్య సేవల కోసం కె.కోటపాడు కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. గర్భిణులు పోషకాహారం తీసుకోవాలని వైద్యాధికారి ఎస్. లలిత తెలిపారు.

డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడాలి

కె.కోటపాడు : రాష్ట్రంలో ప్రైవేట్ విద్యా సంస్థలు సమష్టిగా పని చేయాలని ఏపీ ప్రైవేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ (అపుస్మా) రాష్ట్ర కన్వీనర్ గంగయ్య అన్నారు. కె.కోటపాడు అయ్యన్న విద్యా సంస్థల్లో బుధవారం అపుస్మా సంఘం నాయకులు, విశాఖ రీజియన్ అన్ ఎయిడెడ్ రికగ్నైజ్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతు ప్రైవేట్ విద్యా సంస్థల డిమాండ్ల సాధనకు ఐక్యంగా పోరాడాలన్నారు. అపుస్మా రాష్ట్ర ఐటీ విభాగం చీఫ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌కే ఖాసిమ్, రాష్ట్ర కోశాధికారి ఎంవీ రావు, చోడవరం జోనల్ గౌరవ అధ్యక్షుడు బొడ్డు వేణు తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఎల్లవరంలో గ్రామ సభ

గొలుగొండ: కొత్త ఎల్లవరం గ్రామంలో సమగ్ర భూ సర్వే నిర్వహించడం కోసం బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ గ్రామంలో 239 మంది రైతులకు 1580 ఎకరాల సాగు భూమి ఉంది. ఈ భూమి విషయమై ఈనాందార్లు, సాగుదార్లకు ఎన్నో ఏళ్ల నుంచి గొడవలు జరుగుతున్నాయి. అయితే సాగుదార్లు, ఈనాందార్లకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం కోసం రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆర్డీవో, కలెక్టర్‌ను కలవడంతో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. సభలో మెజార్టీ రైతులు రీ సర్వే చేయాలని తీర్మానం చేశారు. ఈ నివేదిక గొలుగొండ తహసీల్దార్ నర్సీపట్నం ఆర్డీవోకు తెలియపరుస్తారని రీ సర్వే డీటీ బాలదొర తెలిపారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ చినబాబు, రెవెన్యూ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.